నైపుణ్య శిక్షణ

# ఐఐటి-హైదరాబాద్‌లో బిజినెస్ ఎనలిటిక్స్

ప్రస్తుతం ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగైన సేవలను అందించడానికి బిజినెస్ అనలిటిక్స్ / బిగ్ డేటా అనాలిసిస్ సాంకేతికతను ఉపయోగించు కుంటున్నాయి. అయితే అదే సమయంలో నిష్ణాతులైన డేటా సైంటిస్ట్‌ల కొరత కూడా ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఐఐటీ - హైదరాబాద్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ (సీఎస్ఈ) ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టింది.

- వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం డిసెంబర్ 21 నుంచి ఐదు రోజులపాటు బిజినెస్ ఎనలిటిక్స్ (యూజింగ్ ఆర్) కోర్సును నిర్వహించనుంది. ఇందులో బిజినెస్ అనలిటిక్స్‌పై సమగ్ర పరిజ్ఞానాన్ని కలిగించే విధంగా మార్కెట్ సెగ్మెంటేషన్ టెక్నిక్స్, ఫోర్‌కాస్టింగ్, ప్రెడిక్షన్, ఫ్రాడ్ డిటెక్షన్, టైమ్ సిరీస్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కోర్సును కేస్ స్టడీ బేస్డ్ విధానంలో ఆర్ స్టాటిస్టికల్ సాఫ్ట్‌వేర్ ద్వారా సంబంధిత రంగంలోని నిపుణులతో శిక్షణనిస్తారు. ఈ రంగంలో కెరీర్ ప్రారంభించడానికి కావల్సిన నైపుణ్యాలపై కూడా తర్ఫీదునిస్తారు.
- **అర్హత:** అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో మ్యాథమెటిక్స్ / స్టాటిస్టిక్స్ చదివిన వారు ఈ కోర్సు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
- **శిక్షణ:** డిసెంబర్ 21 నుంచి 25 వరకు.
- **వేదిక:** ఐఐటీ - హైదరాబాద్ క్యాంపస్
- **వెబ్‌సైట్:** www.iith.ac.in
- **ఈ-మెయిల్:** cep_analytics@iith.ac.in